# AIIMS, Bibinagar conducts workshop on Using Social Media for health promotion

## మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి

**బీబీనగర్ :** మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషిచేస్తున్నట్లు ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్‌భాటియా తెలిపారు. బుధవారం ఎయిమ్స్‌లో అందుతున్న సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించడంలో భాగంగా సోషల్ మీడియాఅ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులకు సంబంధించిన కారణాలు, సందేహాలు తొలగించుకోవడం కోసం ప్రత్యేకమైన సోషల్ మీడియాతో హెల్ప్‌డెస్కను ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ తెలిపారు. సోషల్ మీడియా గ్రూప్ ఆక్టివిటీ నిర్వహించి అందులో పాల్గొనే వారి అభిప్రాయాన్ని తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ నిరజ్ అగ్వాల్, నితిన్ జాన్, రష్మి పాల్గొన్నారు.




**వర్క్‌షాప్‌లో పాల్గొన్న డైరెక్టర్ తదితరులు**

# రోగనిరోధకతపై తప్పుడు ప్రచారం వద్దు

## వికాస్ భాటియా

బీబీనగర్, న్యూస్‌టుడే: రోగనిరోధకత సేవలు బలోపేతం చేయడానికి సోషల్ మీడియా కమ్యూనికేషన్ తోడ్పాటునందించాలని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో సోషల్ మీడియా ద్వారా ఆరోగ్య పరిరక్షణ, రోగనిరోధకత సేవలను బలోపేతంపై బుధవారం నిర్వహించిన కార్యశాలను ఆయన ప్రారంభించారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాల్సిన అవసరం సామాజికమాధ్యమాలపై ఉందన్నారు. ఈ సందర్భంగా రోగనిరోధకత గురించి తప్పుడు సమాచారం చేయకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనేదానిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నీరజ్ అగర్వాల్, ఇన్‌ఛార్జి డీన్ డాక్టర్ నితిన్ జాన్, అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ రష్మీ కుందాపూర్, డాక్టర్లు శ్యామల, ప్రేమ్, ఇన్షా, డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ అధికారి, ఫ్యాకల్టీ సిబ్బంది పాల్గొన్నారు.